ప్రజాశక్తి

గురువారం 8 జూన్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల



జాతానుద్దేశించి మాట్లాడుతున్న మజుందర్

హామీల అమలుకు

పోరాటమే మార్గం

- మున్సిపల్ కార్మికులకు రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుచేయాలి
- ప్రచార జాతాలో యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నాగభూషణ, నాగేంద్ర

ప్రజాశక్తి-అద్దంకి

కార్మికుల హామీలు అమలకు పోరాటం తప్ప మార్గం లేకపోవడంతో కార్మికులు రోడ్డుపైకి రావాల్సి వచ్చిన దుస్థితి ఏర్పడిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్మికులకు ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.నాగ భూషణ, కె.నాగేంద్ర అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రచార జాత కార్యక్రమంలో భాగంగా ప్రచార జాత వాహనం అద్దంకికి చేరుకుంది. ఈ సందర్భంగా కె.నాగభూషణ, కె.నాగేంద్ర, సిఐటియు జిల్లా కార్యదర్శి మజుందర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం గతంలో అనేక హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర కమిటీ నాయకులు నాగభూషణ మాట్లాడుతూ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్ర ప్రచార జాతా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికులకు ▶ 2లో

ఉద్యోగులకు జీపీఎస్..

- రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం
- ఓపిఎస్ విధానమే కావాలంటున్న ఉద్యోగులు

సిపిఎస్ రద్దు చేయాలని ఒంగోలులో నిరసన తెలుపుతున్న ప్రభుత్వ ఉద్యోగులు (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

సిపిఎస్ రద్దు చేస్తూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పాత పెన్షన్ విధానం ఓపిఎస్‌ను కొనసాగించకుండా దాని స్థానంలో జీపిఎస్ అనే కొత్త పెన్షన్ విధానాన్ని అమలు లోకి తెస్తోంది. దీనికి సంబంధించిన బుధ వారం నాడు జరిగిన రాష్ట్ర కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. ఉద్యోగ సంఘాల నేతలు మాత్రం కొత్త పెన్షన్ విధానంపై తర్జనభర్జన చెందుతున్నారు. పాత విధానాన్నే కొనసాగిం చాలని కోరుతున్నారు. సిపిఎస్ రద్దు కావడం కూడా పోరాటాల విజయంగా భావిస్తున్నారు. జిల్లాలో సుమారు 25 వేల మందికిపైగా ఉద్యోగులు జీపిఎస్ పరిధిలోకి రానున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 40 వేల మందికి వరకూ ఉన్నారని ఉద్యోగసంఘాల నేతలు చెబుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో నుంచే సిపిఎస్ రద్దు కోసం పోరాటాలు చేపట్టారు. జిల్లా స్థాయి నుంచీ రాష్ట్ర స్థాయి వరకూ వివిధ స్థాయిల్లో పోరాటాలు సాగాయి. పాదయాత్రలోనూ ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ సిపిఎస్ రద్దుకు హామీ ఇచ్చారు. నాలుగేళ్లు దీనిపై ఏ నిర్ణయం ▶ 2లో

ఓపిఎస్‌తోనే ఉద్యోగులకు భద్రత

యూటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు

పాత పెన్షన్ విధానమే ఉద్యోగులకు భద్రత కల్పిస్తుందని యూటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కే.శ్రీనివాసరావు తెలిపారు. సిపిఎస్ రద్దు చేయడం మంచి పరిణామమైనా.. దీనికి ప్రత్యామ్నాయం జీపిఎస్ కాదన్నారు. పాత విధానంలో ఆఖరు నెల వేతనంలో సగం పెన్షన్‌గా వస్తుందన్నారు. కుటుంబ పెన్షన్, సర్వీసు పెన్షన్ ఉంటుందన్నారు. జీపిఎస్‌లో 33 శాతం వరకూ ఇస్తామని చెబుతున్నారన్నారు. ఆర్థిక పరిస్థితి బాగాలేదనే కారణంతో పిట్‌నెస్‌ను భారీగా తగ్గించుకోవాల్సి వచ్చిందన్నారు. రేపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదనే కారణంలో జీపిఎస్‌లోనూ కోత పెట్టే అవకాశం లేకపోలేదన్నారు.

విధివిధానాలు చూశాకే నిర్ణయం

శరత్, ఎన్జీఓ నేత

జీపిఎస్ విధివిధానాలు చూశాకే దాన్ని ఆమోదించాలా? లేదా? అనే నిర్ణయం తీసుకుంటామని ఎన్జీఓ నేత శరత్ అభిప్రాయపడ్డారు. గతంలో సిపిఎస్‌ను తెచ్చినపుడు రూ.10 వేలు కడితే రూ.50 వేలు వస్తాయని చెప్పారని, ఆచరణలో దాని నష్టం ఏమిటో తెలిసిందన్నారు. ఇప్పుడు కూడా జీపిఎస్ విధివిధానాలు లాభమా? నష్టమా? అనేదీ చూడాలన్నారు. ఉద్యోగులు మాత్రం పాత పెన్షన్ విధానాన్నే కోరుకుంటున్నారని చెప్పారు.

మెడికల్ షాపుల్లో

ధరల మాయాజాలం..!

- ఎంఆర్‌పిని చూపుతూ అధిక ధరలకు అమ్ముతున్న వైనం
- జనరిక్ మందులను కూడా బ్రాండెడ్ తరహాలో విక్రయం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

తక్కువ ధరలో లభిస్తున్న జనరిక్ మందులను మెడికల్ షాపుల వారు వాటికి మూడు రెట్లు అదనంగా బిల్లు వేస్తూ ప్రజలను అందినకాడికి దోచుకుంటున్నారు. సాధారణంగా మందులపై ఉండే గరిష్ట చిల్లర ధర (ఎమ్‌ఆర్‌పి)ని చూయిస్తూ రూ.30 ఉండే మందును రూ.125కి అమ్మకాలు సాగిస్తున్నారు. అతి చౌకగా లభించే జనరిక్ మందులను కూడా బ్రాండెడ్ కంపెనీల మందుల తరహాలో ఎంఆర్‌పి ధరలకు అమ్మకాలు సాగిస్తున్నారు. మందులను ఎమ్‌ఆర్‌పి కంటే ఎక్కువ ధరకు అమ్మకూడదు అన్న నిబంధనలను తమకు అనుకూలంగా మలుచుకుంటూ విక్రయాలు చేస్తున్నారు.

కోవిడ్ అనంతరం ఎక్కువమంది అనారోగ్యాల కారణంగా అధికంగా మందులు వాడాల్సి వస్తోంది. ప్రతి ఇంట్లో ఒక్కరైనా నిత్యం మందులు వాడాల్సిన పరిస్థితి. కాస్త అవగాహన ఉన్నవారు తక్కువ ధరలో



జనరిక్ మెడికల్ షాపులో తక్కువ ధరకు, బయట మెడికల్ షాపులో ఎక్కువ ధరకు అమ్ముతున్న ఓ టాబ్లెట్ షీట్

లభ్యమయ్యే జనరిక్ మందుల కొనుగోలు పట్ల ఆసక్తి చూపుతున్నారు. మందుల పట్ల అవగాహన లేనివారు మెడికల్ షాపులలో కొనుగోలు చేస్తున్నారు. కొన్ని మెడికల్ షాపులు తక్కువ ధరకు జనరిక్ మందులు తెచ్చి వాటినే బ్రాండెడ్ మందుల తరహాలో ఎక్కువ ధరకు అమ్ముతున్నారు.

ఉదాహరణకు సిప్లా కంపెనీకి చెందిన పాంటోసి డి ఎస్‌ఆర్ క్యాప్స్యూల్స్‌ను గ్యాస్ సమస్య ఉన్న వారు రోజువారీగా పరగడుపున వాడతారు. ఇవి జనరిక్‌లోనూ లభిస్తున్నాయి. 10 క్యాప్స్యూల్స్ జనరిక్ మెడికల్ షాపులో రూ.46కే అమ్ముతున్నారు. కానీ సదరు స్ట్రిప్‌పై ఎంఆర్‌పి ధర రూ.125 ఉంటుంది. దీన్ని ఒక్కొక్క మెడికల్ షాపులో ఒక్కో రేటుపై రూ.100 లేదా రూ.88కు అమ్ముతున్నారు. కొనుగోలుదారు దానిపై ఉన్న ఎమ్‌ఆర్‌పి ధర చూసి తక్కువకే ఇచ్చినట్లు భావించి అసలు ధర కన్నా మూడు రెట్లు సొమ్ము మెడికల్ షాపుల వారికిచ్చి మందులు కొంటున్నారు. ఒంగోలు నగరంలో అనేక బ్రాంచీలు ఉన్న అతి పెద్ద యాజమాన్యం వారు కూడా జనరిక్ మందులను మూడు రెట్లు ▶ 2లో

అంగన్‌వాడీ కార్యకర్త

హత్య కేసులో నిందితుడు అరెస్టు

వివరాలు వెల్లడించిన ఎస్‌పి మల్లికగర్గ్

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

టంగుటూరు మండలం, రావివారిపాలెం గ్రామంలో అంగన్‌వాడీ కార్యకర్తను ట్రాక్టర్‌తో ఢీకొట్టి హత్య చేసిన కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్‌పి మల్లికగర్గ్ తెలిపారు. తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్‌పి కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఎస్‌పి కథనం ప్రకారం... ఈ నెల 5న ఉదయం 10.30 గంటల సమయంలో అంగన్‌వాడీ కార్యకర్త హనుమాయమ్మ అంగన్‌వాడీ కేంద్రం వద్ద నుంచి ఇంటికి వెళుతోంది. అదే సమయంలో నిందితుడు సలవం కొండలరావు అలియాస్ ఏడుకొండలు ట్రాక్టర్‌తో ఢీకొట్టి హనుమాయమ్మను హత్య చేశాడు. ఆమె కుమార్తెపై కూడా దాడి చేశాడు. ఈ కేసులో సవలం ఏడుకొండలుతో పాటు సవలం మహేష్, సవలం రమణమ్మ, సవలం ఆదిలక్ష్మి అనే వారు నిందితులుగా ఉన్నారు. మృతురాలి భర్త సుధాకర్ టిడిపి ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. తన ఎదుగుదలను చూసి ఓర్వలేక తన భార్యను హత్య చేసినట్లు సుధాకర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిందితుడు ఏడుకొండలుని పోలీసులు విచారించగా తాను 2013లో బిటెక్

వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి వకుల్‌జిందాల్

పూర్తిచేసినట్లు తెలిపాడు. రెండేళ్లపాటు సివిల్స్ కోచింగ్ తీసుకున్నట్లు పేర్కొన్నారు. 2018లో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగంలో చేరి సంవత్సరానికి రూ.16 లక్షలు జీతం తీసుకుంటున్నట్లు తెలిపాడు. 2019 నుంచి సౌత్ ఆఫ్రికాలో పనిచేస్తున్నట్లు చెప్పాడు. తాను గ్రామంలో ఉండటం లేదని తెలిపాడు. ఎప్పుడైనా తాను గ్రామానికి వచ్చేవాడినన్నాడు. హనుమాయమ్మ చీటికీమాటికీ తన తల్లి శీలాన్ని గురించి శంకిస్తూ ఎగతాళిగా మాట్లాడేదని తెలిపాడు. ఈ విషయం తన మనసుకు బాధ కలిగించేదని పేర్కొన్నారు. ఆ విషయాన్ని తాను జీర్ణించుకోలేక హనుమాయమ్మను ట్రాక్టర్‌తో ఢీకొట్టినట్లు తెలిపారు. సమావేశంలో ఒంగోలు డిఎస్‌పి నారాయణస్వామిరెడ్డి, శింగరాయకొండ సిఐ రంగనాథ్, టంగుటూరు ఎస్‌ఐ ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

మెడికల్ షాపుల్లో ధరల మాయాజాలం.!

(మొదటిపేజీ తరువాయి)

అదనంగా ధర నిర్ణయించి అమ్మకాలు జరుపుతున్నారు. జనరిక్ మందులు వచ్చి 20 ఏళ్లు అవుతున్నా అత్యధికులకు ఈ మందుల గురించి తగిన అవగాహన లేదు. పట్టణాల్లో కొన్ని ప్రాంతాల్లో జనరిక్ మెడికల్ షాపులు ఉన్నా ప్రజలకు వీటి గురించి తెలియదు. పట్టణాల్లో ఉన్న పెద్ద షాపుల వారు కూడా జనరిక్ మందులను ఎక్కువ ధరలకు అమ్మకాలు సాగిస్తూ ప్రజలను దోచుకుంటున్నారు.

జనరిక్ మందు అంటే..

ఒక కొత్త మందును కనుగొనడానికి ఫార్మా కంపెనీలు అనేక పరిశోధనలు, పరీక్షలు చేసి మందును మార్కెట్‌లోకి తెస్తాయి. అందుకు ప్రతిఫలంగా ఆ మందు తయారీపై ఆ కంపెనీకి కొంత కాలం పాటు (20సంవత్సరాల వరకు) పేటెంట్ హక్కులు ఉంటాయి. అలా తయారు చేసిన మందులను బ్రాండెడ్ డ్రగ్స్ లేదా స్టాండర్డ్ డ్రగ్స్ అంటారు. ఆ మందు తయారీ ఫార్ములా తెలిసినా ఏ ఫార్మా కంపెనీ అయినా సరే, దానిని పేటెంట్ ఉన్న కాలంలో పెటెంట్ పొందిన కంపెనీ అనుమతి లేకుండా ఆ మందు తయారు చేయకూడదు. అలా పేటెంట్ లో ఉన్న మందులను ఇతరులు ఎవరైనా తయారు చేసి అమ్మరాదు. అందువల్ల 20 సంవత్సరాల పాటు ఆ మందుపై దానిని తయారు చేసిన కంపెనీకి పేటెంట్ హక్కులు కల్పించి పెట్టుబడి సొమ్మును రాబట్టుకోడానికి ఆ మందును మొట్టమొదట తయారు చేసిన కంపెనీకి ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది. ఏదైనా ఒక మందు మొట్టమొదటి తయారు చేసిన కంపెనీ పేటెంట్ కాలం ముగిసిన తర్వాత అదే ఫార్ములాతో అదే మందును ఏ కంపెనీ అయినా తయారు చేసి మార్కెట్ లోకి విడుదల చేయొచ్చు. అలా తయారు చేసిన మందులను జనరిక్ మందులు అంటారు.

జనరిక్ మందు తయారు చేయటానికి ఫార్మా కంపెనీలు ఎటువంటి పరిశోధనలు గానీ, క్లినికల్ ట్రయల్స్ గానీ జరపవలసిన అవసరం ఉండదు. అందువల్ల జనరిక్ మందుల ధరలు బ్రాండెడ్ మందుల ధరలతో పోలిస్తే 30 నుంచి 80 శాతం తక్కువ ధరలలో లభిస్తాయి. వీటిపై ముద్రించి ఉండే ఎమ్ఆర్‌పీ కంటే చాలా తక్కువ ధరకే లభిస్తాయి.కాని వాటి ధర వాస్తవానికి చాలా తక్కువగా ఉన్నప్పటికీ వాటి మీద మీద ముద్రించబడిన ధర చాలా ఎక్కువగా ఉంటుంది. దీన్ని మెడికల్ షాపుల వారు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. కొనుగోలుదారు అడిగితే కొంచెం ధర తగ్గిస్తున్నారు. అధికారులు స్పందించి మెడికల్ షాపుల్లో దోపిడీని అరికట్టాలని వినియోగదారులు కోరుతున్నారు.

పోరాటమే మార్గం

(మొదటిపేజీ తరువాయి)

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 010 పద్దు ద్వారా జీతాలు, ఉద్యోగాల పర్మినెంట్, సిపిఎస్ రద్దు కోసం చేపట్టిన ఈ ప్రచార జాతాలో కార్మికులనుద్దేశించి మాట్లాడారు. కరోనా సమయంలో పారిశుద్ధ్య కార్మికులే ప్రభుత్వానికి దేవుళ్ల లాగా కనిపించారని, ఇప్పుడు దెయ్యాలలాగా కనిపిస్తున్నారా? అని ప్రశ్నించారు. రోజుకి 12 గంటల నుండి 14 గంటలు పనిచేస్తున్నారని, రూ.18,500 జీతం చెల్లించకుండా కేవలం రూ.10 వేల నుంచి రూ.12 వేలే చెల్లించి చేతులు దులుపుకుంటోందన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో కార్మికులు ప్రతినిత్యం ప్రజలకు గొంతు ఆరకుండా నీరందిస్తున్న మహానుభావులన్నారు. కార్మికులను పర్మినెంట్ చేయాలని, సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి అధికారంలోకి రాకముందు వాగ్ధానాల వర్షం భారీ స్థాయిలో కురిపించారన్నారు. అధికారం చేపట్టిన తర్వాత కార్మికులకు గుండు సున్నా రీతిలో వారికి నష్టాలను, కష్టాలను చూపారని విమర్శించారు. ఇప్పటికైనా కార్మికులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగరాజు, గోపి, లక్ష్మీనారాయణ, సిఐటియు అద్దంకి మండల నాయకులు జి.వెంకట్రావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు, పట్టణ మున్సిపాలిటీ నాయకులు పి.ఆదాం, వీరయ్య, భీష్మ పాల్గొన్నారు.

చేనేత ఉత్పత్తుల పేరుతో..

మరమగ్గాల ఉత్పత్తులు విక్రయిస్తే చర్యలు

రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ జి.రాజారావు

ప్రజాశక్తి - చీరాల

చేనేత ఉత్పత్తుల పేరుతో మరమగ్గాల ఉత్పత్తులు విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ జి.రాజారావు తెలిపారు. చేనేత వస్త్ర దుకాణాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం స్థానిక కార్యాలయంలో సంబంధిత అధికారులతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జి.రాజారావు మాట్లాడుతూ చేనేత ఉత్పత్తుల పేరిట మరమగ్గాల ఉత్పత్తుల అమ్మకాలను విక్రయిస్తున్నట్లు తెలిపారు. మరమగ్గాల ఉత్పత్తుల అమ్మకాలను కట్టడి చేసేందుకు అమ్మకాలు జరుపుతున్న వారిని గుర్తించి పూర్తి నివేదికను తయారు చేయాలన్నారు. వస్త్రాలయాల వద్ద ఉన్న ఉత్పత్తులపై చేనేత గుర్తింపు మార్కు కలిగి ఉండాలని వస్త్ర వ్యాపారులకు సూచించినట్లు తెలిపారు. చేనేతల ఉపాధి దెబ్బతీసే విధంగా మరమగ్గాల ఉత్పత్తులు అమ్మకాలు జరుగుతున్న వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అధికారులు మరమగ్గాల పేరుతో అమ్మకాలు జరుగుతున్న వారిని గుర్తించి నివేదికను తనకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జౌళిశాఖ అధికారి వనజ, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న రాజారావు

చిరుధాన్యాలతో ఆరోగ్యం : డాక్టర్ విమల

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

వాతావరణంలోని మార్పులను దీటుగా ఎదుర్కొని పౌష్టి కాహారాన్ని అందించేవివే చిరుధాన్యాలు అని బాపట్ల డాక్టర్ ఎన్‌టిఆర్ ఫుడ్ సైన్స్ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ విమల బీర తెలిపారు. పొన్నూరు మండలం గొల్లమూడిపాడులో నాట్కో స్కూల్ ఆఫ్ లెర్నింగ్ కార్యక్రమంలో ఎన్‌సిసి క్యాంపు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విమల క్యాడేట్లు, మిల్లెట్ విశిష్టత గురించి వివరించారు. భారతదేశంతో సహా ప్రపంచ వ్యాప్తంగా 2003 సంవత్సరాన్ని మిల్లెట్ల సంవత్సరంగా ప్రకటించినట్లు తెలిపారు. మిల్లెట్లు అనగా చిరుధాన్యాలని తెలిపారు. వాటి వల్ల కలిగే ప్రయోజనాలు, ఆరోగ్య ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెనాలి బెటాలియన్ కమాండర్ ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ విమల

బాధితులకు న్యాయం చేయాలి

ఎస్‌టి,ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

ప్రజాశక్తి- రేపల్లె

ఎస్‌సి,ఎస్‌టి కేసులో బాధితులకు సత్వర న్యాయం చేయాలని ఎస్‌సి,ఎస్‌టి విజిలెన్స్ మానిటంగ్ కమిటీ సభ్యులు కట్టా శ్రీనివాసరావు, గుదే, తుపాకుల సురేష్ తదితరులు డిఎస్‌పి టి.మురళి కష్ణను కోరారు. ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ కేసులో పురోగతి, స్టేటస్, ఛార్జ్ షీట్ వివరాలు పూర్వపరాలు గురించి డిఎస్‌పిని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న చార్జి సీట్లను త్వరగా పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు

మాట్లాడుతున్న ఎస్‌సి,ఎస్‌టి మానిటరింగ్ కమిటీ సభ్యులు

ఉద్యోగులకు జీపీఎస్

(మొదటిపేజీ తరువాయి)

తీసుకోలేకపోయారు. పోరాటాలు కొనసాగించారు. సమాధానం చెప్పలేని పరిస్థితి. ఇప్పుడు ఉద్యోగులు ప్రభుత్వంపై వ్యతిరేకంగా మారారు. బాగా ఇబ్బందిగా మారింది. ఏ సమస్య తీర్చకపోగా.. గతంలో ఇచ్చిన హామీలు అమలు కాలేదు. దీంతో ఉద్యోగులు దాదాపుగా అందరూ రాష్ట్ర ప్రభుత్వంపై నెగిటివ్‌గానే ఉన్నారు. ఎన్నికల్లో వైసిపికి వ్యతిరేకంగా ఓటు చేయాలనే చర్చ కూడా సాగుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ ప్రభావం కూడా పడింది. దీంతో తర్జనభర్జన పడ్డ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఊరట కలిగించాలనే ఆలోచనలో ఉంది. మొత్తానికి సిపిఎస్‌ను రద్దు చేసింది. దాని స్థానంలో జీపిఎస్‌ను తెస్తోంది. దీని విధివిధానాలు ఎలా ఉంటాయో చూడాల్సి ఉందని చెబుతున్నారు.

బచ్పన్ బచావో నినాదంతో ముందు కెళ్లాలి

బాపట్ల రూరల్ :బచ్పన్ బచావో నినాదంతో ముందుకు వెళ్లాలని బచ్పన్ బచావో ఆందోళన రాష్ట్ర సమన్వయకర్త తిరుపతిరావు తెలిపారు. బాపట్ల విద్యానగర్‌లోని సిఫార్డు ఎన్‌జిఒ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఫార్డ్ సంస్థ డైరెక్టర్ రవి ప్రదీప్ , ప్రభాకర్ , బడుగు కిషోర్, నాగరాజు, రామకష్ణ పాల్గొన్నారు.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం:30/2022

కూకట్ల చెంచయ్య ...వాది

వర్సెస్

వేముల తిరుపతయ్య ... ప్రతివాది

వేముల తిరుపతయ్య, తండ్రి వెంకటేశ్వర్లు,
శివరాంపురం గ్రామం, కాకర్ల పోస్ట్,
మర్రిపూడి మండలం, ప్రకాశం జిల్లా.

నోటీసు

వాది ప్రామిసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం మీపై పై నెంబరు దావా వేయగా మీ నోటీసు నిమిత్తం తేదీ :23-06-2023కి వాయిదా ఉన్నది. కావున ఆరోజు ఉదయం గం.10:30 ని. లకు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై వారి కోర్టులో హాజరై మీ సంజాయిషీ చెప్పుకోవలసినది. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానం జరుగునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ : 23-06- 2023 ఇట్లు

గంగవరపు శ్రీనివాసులు,
వాది తరపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :9494910630

హిజ్రాల హల్‌చల్

చీరాల : మండల పరిధిలోని ఈపురుపాలెంలో శుభ కార్యాలు, నూతన గహప్రవేశాలు నిర్వహించుకోవాంటే స్థానికులు భయ పడుతున్నారు. శుభకార్యాలు జరిగే సమయంలో హిజ్రాలు గుంపులుగా వచ్చి తమ కొంత నగదు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. నగదు ఇవ్వని వారిపై బెదిరింపులకు పాల్పడు తున్నారు. సావరపాలెంలో బుధవారం రెండు గహాలకు ప్రారంభోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు పదిమంది హిజ్రాలు అక్కడికి వచ్చి హల్‌చల్ చేశారు. తమకు నగదు ఇవ్వాలని బెదిరించారు. దీంతో బాధితులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఆ ప్రాంతానికి రావడంతో హిజ్రాలు రేపు వస్తామని డబ్బులు ఇవ్వకుంటే అల్లరి చేస్తామంటూ బెదిరించినట్లు బాధితులు తెలిపారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి కోర్టు ఒంగోలు

C-M·A NO 9/2021

Between:-

మల్లెల జగన్నాధరావు ...అప్పిలెంట్

మరియు

తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు ....రెస్పాండెంట్

To:

తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు S/o కోటి స్వాములు,
టీచర్, కొత్తపేట గ్రామము వేటపాలెం మండలం

పై నెంబరు అప్పీలుని అప్పిలెంట్ , సీనియర్ సివిల్ జడ్జి చీరాల కోర్టువారు ది I.A NO 693/2012 in OS NO 131 / 2008 పిటిషన్ నందు జారి చేసిన Order and decretal order dated 18-08-2021 ని రద్దు చేస్తు అప్పీలుని అనుమతించవలసిందిగా కోర్టువారిని కోరుచు దాఖలు చేసి యున్నాడు. ఇందు నిమిత్తమై మీకు అనేక సార్లు కోర్టు వారు నోటీసులు జారి చేసినప్పటికి అప్పీలు గురించి తెలిసి కూడా నోటీసులు తీసుకోకుండ మీరు ఉద్దేశ్య పూర్వకంగా కాలయాపన చేయిచున్నం దున కోర్టువారు ఈ పత్రికా ప్రకటన ద్వారా మీకు నోటీసులు జరిచేయుటకు ఆదేశించియున్నారు. కావున మీరు ది: 22-06-2023 ఉదయం 10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కాని వకీలు ద్వారా కానీ హాజరయి పై నెంబరు అప్పీలు కి సంబందించి మీ అభ్యంతరములు మనవి చేసుకొన వలెను. లేనిచో ని పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని ఇందుములముగా తెలియచేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //

బండారుపల్లి హేమంతకుమార్
బి.కామ్,బి.యల్.
అడ్వకేట్ & నోటరీ
(కేంద్ర ప్రభుత్వం) చర్చ్ కాంపౌండ్,
పేరాల,చీరాల - 523157.

ప్రకటన

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఫారం నెంబర్ 4

ఒంగోలు బాలాజీ రావు పేట పోలేరమ్మ గుడి సమీపంలోని గోల్డ్ మర్చంట్స్ అసోసియేషన్ ఎదురుగా నివాసి ఓబుల శెట్టి రాధాకృష్ణదాస్ తండ్రి హరిప్రసాద్, సుమారు 39 సంవత్సరాల వయస్సున్న నీపై ఒంగోలు తూర్పు కమ్మపాలెం నివాసి పెండ్యాల వెంకటేశ్వర్లు తండ్రి లేటు పాపారావు బాకి చెల్లింపుకై చెల్లని చెక్కులు ఇచ్చి నేరం చేశావని అందుకు శిక్ష విధించాలని కోరుతూ నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ చట్టం సెక్షన్ 138 క్రింద సీసీ 393/2016 నెంబర్ న ఒంగోలు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎక్సైజ్ కోర్టులో క్రిమినల్ కేసు దాఖలు చేశారు గత కొన్ని సంవత్సరాలుగా నీ పై కోర్టు వారు ఇచ్చిన నాన్ బెయిలబుల్ అరెస్టు వారంటు పెండింగ్ లో ఉంది.

ఆ అరెస్టు వారెంటు అమలు చేయకుండా ఉండేందుకు పోలీసులకు, అడ్వకేట్ కమిషనర్, గారికి చిక్కకుండా నీవు తప్పించుకు తిరుగుతున్నావు. అందుపై ఈ కోర్టు వారు ప్రొక్లమేషన్ ఉత్తర్వులు ఇచ్చారు కాబట్టి ఈ ప్రోక్లమేషన్ (ప్రకటన)ద్వారా పై చెప్పిన ఓబులశెట్టి రాధాకృష్ణదాసు తండ్రి హరిప్రసాద్ 15.06.2023 వ తేదీ న ఉదయం 10:30 కి ఈ కోర్టు వారి ముందు స్వయంగా హాజరై కంప్లయింట్ కు సమాధనం చెప్పాలి.

ఇట్లు

ఒంగోలు **జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్,**
తేది 05.06.2023 **ఎక్సైజ్ కోర్టు,ఒంగోలు.**

అప్పుల బాధ తాళలేక..

ఉరేసుకొని వివాహిత బలవన్మరణం

ప్రజాశక్తి-వేటపాలెం

రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం. మరో పక్క అనారోగ్యం, అప్పుల బాధలు. ఈ సమస్యల నుంచి ఎలా గట్టెక్కాలో అర్థం కాక ఓ గృహిణి ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. ఈ హృదయ విషాదకరమైన ఘటన వేటపాలెం మండలం దేశాయిపేటలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... కౌతరపు జ్యోతి (47) రెండు సంవత్సారాలుగా అనారోగ్యంతో బాధపడుతోంది. కాలు మోకాలి క్రింద రాకాసి కురుపు లేచింది. ఇరుగు పొరుగు వారి వద్ద అప్పులు చేసి రెండు సార్లు ఆపరేషన్లు చేయించుకుంది. అయినప్పటికీ ఆరోగ్యం ఏమాత్రం మెరుగు పడలేదు. దీంతో ఆమె మానసికంగా కుంగి పోయింది. మరోవ పక్క అప్పులు ఇచ్చిన తమ బాకీ తార్చాలని ఒత్తిడి చేస్తున్నారు. దీంతో మనస్తాపానికి గురైన జ్యోతి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్ప డింది. మృతురాలికి కుమారుడు,భర్త ఉన్నారు. భర్త తాపీ పనులు చేస్తుంటారు. కుమారుడు ప్రయివేటు ఉద్యోగం చేస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టు మార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.

కౌతరపు జ్యోతి (ఫైల్)

అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొన్న బైకు

తల్లి,కొడుకుకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

బైకు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొన్న ఘనటలో తల్లి,కొడుకుకు తీవ్ర గాయాల య్యాయి. ఈ ఘటన మార్టూరు సమీపంలోని జొన్నతాళి భారత్ పెట్రోల్ బంకు వద్ద జాతీయ రహదారిపై బుధవారం చోటుచేసుకుంది. హైవే పెట్రోలింగ్ పోలీసుల కథనం ప్రకారం... బల్లికురవ మండలం కొణిదెన బీసీ కాలనీకి చెందిన ఒంటిపురి ప్రేమ్ కుమార్ తన తల్లి శ్రీలీలతో కలిసి బైకుపై మార్టూరు మండలం ద్రోణాదుల గ్రామంలో నిర్వహిస్తున్న అంకమ్మ తల్లి కొలుపులకు వెళ్లాడు. అనంతరం తమ స్వగ్రామం కొణిదెనకు వస్తున్నారు. ఈ క్రమంలో జొన్నతాళి వద్ద పెట్రోల్ కొట్టించుకొని సర్వీస్ రోడ్డు నుంచి జాతీయరహదారి పైకి వచ్చే క్రమంలో బైకు అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టింది. తల్లీ,కొడుకు గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం బంధువులు చిలకలూరిపేట ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. ప్రేమ్ కుమార్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గాయపడిన ప్రేమ్ కుమార్

గాయపడిన శ్రీలీల

కోతకు గురైన రోడ్డు మార్జిన్

ఘాట్ రోడ్డులో పొంచి ఉన్న ప్రమాదం

ప్రజాశక్తి- సిఎస్ పురం రూరల్

పిల్లిపల్లి ఘాట్ రోడ్డులో ప్రమాదం పొంచి ఉంది. పిల్లిపల్లి నుంచి తుంగుడు వరకూ సుమారు ఆరు కిలోమీటర్ల పొడవునా ఘాట్ రోడ్డు ఉంది. ఈ రోడ్డులో మలుపులు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు మార్జిన్ కోతకు గురైంది. పలుచోట్ల లోయ వైపు గుంతలు ఏర్పడ్డాయి. కొన్ని చోట్ల తారు రోడ్డు వరకూ మట్టి లోయలోకి జారీ పోయి గుంతల మయంగా మారింది. గుంతలను పూడ్చడంలో ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గుంతలపట్ల వాహన చోదకులు భయాందోళన చెందుతున్నారు. ప్రమాదశాత్తు ఏదైనా జరిగితే వాహనం లోయలో ప్రమాదం వుంది. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి గుంతలకు మరమ్మతులు చేయించాలని వాహన చోదకులు కోరుతున్నారు.

ఆహ్లాదాన్ని పంచుతున్న పార్కు

ప్రజాశక్తి-మార్కాపురం

పార్కులు ప్రకృతి అందాలకు నిలయం. భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందిస్తాయి. ప్రజలకు ఆహ్లాదాన్ని పంచాలనే సదుద్దేశ్యంతో పార్కుల నిర్మాణానికి శ్రీకారం చుడతారు.

మార్కాపురం మున్సిపాలిటీలో నిర్మించిన 'మాగుంట సుబ్బరామిరెడ్డి పార్కు' ఆహ్లాదాన్ని పంచుతోంది. ప్రకృతి అందాలతో పచ్చదనం ఉట్టిపడుతోంది. ఈపార్కులో నీడనిచ్చే పచ్చని చెట్లతో పాటు అందమైన మొక్కలు కళకళ లాడుతున్నాయి. మున్సిపాలిటీ పర్యవేక్షణలో పార్కు నిర్వహించ డుతోంది. ఉదయం సాయంత్రం వేళ నీటితో మొక్కలను తడపడంతో ప్రస్తుత వేసవిలో పార్కులో చల్లదనం పెరిగింది. వేసవిలో విద్యా సంస్థలకు సెలవులు కావడంతో పిల్లలతో తల్లిదండ్రులు సాయంత్రం సమయంలో పార్కుకి వస్తున్నారు. చిన్నారులకు అవసరమైన ఆటలకు సంబంధించిన పరికరాలు పార్కులో అందుబాటులో ఉంచారు. చిన్నారుల కాలక్షేపానికి పార్కు ఉపయోగంగా ఉంది. పెద్దలకు సంబంధించి వ్యాయామం కోసం కొన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయి. కూర్చునేందుకు బెంచీలు, అరుగులు నిర్మించడంతో ఉపయోగకరంగా ఉంది. ఈ పార్కును ఎంతో ఆహ్లాదకరంగా తయారు చేయడం పట్ల ప్రజలు హర్షిస్తున్నారు.

మాగుంట సుబ్బరామిరెడ్డి పార్కు

పార్కులో సేద తీరుతున్న జనం

ఆహ్లాదకరంగా పెరిగిన పచ్చదనం

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మండల పరిధిలోని కోలలపూడిలో పాత పాలకేంద్రం నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై దాడులు నిర్వహించి 9 మంది జూదరులను అరెస్టు చేసినట్లు పర్చూరు ఎస్ఈబి ఎస్ఐ శివరాం ప్రసాద్ తెలిపారు.వారి వద్ద రూ. 3,950 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో వెంకటేశ్వర్లు, ఎస్ఇబి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు **పొన్నలూరు :** మండల పరిధిలోని కొత్తసింగరబొట్లపాలెం గ్రామంలో పేకాట శిబిరంపై దాడులు నిర్వహించి జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ రాజారావు తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.1,560 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మహిళపై మత్తుమందు చల్లి .. బంగారపు గొలుసు చోరీ

ప్రజాశక్తి-పొదిలి

మహిళపై మత్తు మందు చల్లి బంగారం అపహరించిన ఘటన మండల పరిధిలోని తలమళ్ల గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ కె.మల్లికార్జున కథనం ప్రకారం.. తలమళ్ల గ్రామానికి చెందిన ఓ మహిళ ఆరుబయట మంచంపై కూర్చుని ఉంది. అదే సమయంలో ఇద్దరు వ్యక్తులు అక్కడి వచ్చారు. ఓ ఇంటి చిరునామా అడిగినట్లుగా నటిస్తూ ఆ మహిళపై మత్తు మందు చల్లారు. అనంతరం ఆమె మెడలోని మూడున్నర సవర్ల బంగారు గొలుసును లాకెళ్లారు. పోలీస్ క్లూస్‌టీం ఘటనా స్థలాన్ని పరిశీలించారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నాడు-నేడు పనులు పరిశీలన

ప్రజాశక్తి-కొత్తపట్నం

మండల పరిధిలోని అల్లూరు మెయిన్ పాఠశాలలో నాడు-నేడు పథకం ద్వారా చేపట్టిన పాఠశాల అభివృద్ధి పనులను అల్లూరు ఎంపిటిసి శాంతారావు, వైసిపి సీనియర్ నాయకుడు విఆర్‌సి. రెడ్డి కోఆప్షన్ సభ్యులు బాజీ, వైస్ సర్పంచి సుబ్బారెడ్డి, పోలింగ్ బూత్ కన్వీనర్లు హరిబాబు.చిట్టిబాబు బుధవారం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు

మజ్జిగ పంపిణీ చేస్తున్న దాతలు

కొనసాగుతున్న మజ్జిగ చలివేంద్రం

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

వేసవి నేపథ్యంలో ప్రజల దాహార్తీని తీర్చేందుకు అఖండ ఫౌండేషన్ అధ్యక్షుడు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ చలివేంద్రం బుధవారం 15వ రోజు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆఖండ ఫౌండేషన్ సెటిలర్ కళ్ళం హరినాథ్ రెడ్డి, సీనియర్ న్యాయవాది ప్రేమ్ చంద్, పౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, ప్రముఖ ఆడిటర్ చాపల సుబ్రమణ్యం, న్యాయవాది రాజు, చేజర్ల సతీష్, ఆరుమళ్ళ సుధాకర్ రెడ్డి, మల్లంపాటి శేషు, వీరేష్, అఖిల్, సాయి పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపు సందర్శన

ప్రజాశక్తి బాపట్ల రూరల్

బాపట్ల శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును డిఎస్‌పి గోలి లక్ష్మయ్య బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి సమ్మర్ క్యాంపులో విద్యార్థులు నేర్చుకున్న వివిధ అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు శివాజీ గణేషన్, డాక్టర్ సాయి బాబా ,విశ్రాంత సైంటిస్ట్ మురళి వరప్రసాద్, సుభాషిణి, చిత్ర కారులు వెంకటేశ్వర్లు , మల్లికార్జునరావు ,మానం శ్రీనివాస రావు, నరసింహారావు, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ స్థల ఆక్రమణపై డిపిఒ విచారణ

ప్రజాశక్తి-వేటపాలెం

వేటపాలెంలో పంచాయతీ స్థలం ఆక్రమణపై వచ్చిన ఫిర్యాదుల మేరకు విచారణ నిర్వహిస్తున్నట్లు డిపిఒ ఎ.రమేష్‌బాబు తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేటపాలెం గ్రామ 115/2 సర్వే నెంబర్‌లో జిడుగు కోటేశ్వరరావు పంచాయతీ స్థలాన్ని ఆక్రమించి టీకొట్టు నిర్మాణం చేపట్టినట్లు తమకు ఫిర్యాదు అందినట్లు తెలిపారు. ఫిర్యాదు దారుడు నాయుడు నాగార్జునరెడ్డి, ఆరోపణ ఎదుర్కొంటున్న జిడుగు మస్తాన్‌రావును తమ వద్ద ఉన్న డాక్యుమెంట్లతో విచారణకు పిలిచినట్లు తెలిపారు. అయితే వారిద్దరూ సరైన ఆధారాలతో విచారణకు రాలేదన్నారు. వారి వద్ద నుంచి లిఖితపూర్వకంగా వివరణ తీసుకొని విచారణ వాయిదా వేసినట్లు తెలిపారు. మరో సారి ఇద్దరికి నోటీసులు జారీ చేసి విచారణ చేపడతామన్నారు. తొలుత డిపిఒ రమేష్‌బాబు వివాదస్పదమైన టీకొట్టును పరిశీలించారు.

వివాదాస్పద టీ దుకాణాన్ని పరిశీలిస్తున్న డిపిఒ

విచారణ నిర్వహిస్తున్న డిపిఒ

పంచాయతీ సెక్రటరీపై ఆగ్రహం

పంచాయతీ స్థల ఆక్రమణపై విచారణ సందర్భంగా వేటపాలెం మున్సిపాలిటీగా ఉన్న సమయం, పంచాయతీగా ఉన్న కాలానికి సంబంధించిన రికార్డులు అందుబాటులో లేవని పంచాయతీ సెక్రటరీ హరిబాబు చెప్పడంతో డిపిఒ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత రికార్డులు లేకపోవడంపై లిఖిత పూర్వకంగా సంజాయిషి ఇవ్వాలని ఆదేశించారు. విచారణ సందర్భంగా పంచాయతీ కార్యాయలం వద్ద ఉద్రిక్త వాతావరణం నేలకొంది. దీంతో నాయుడు నాగార్జునరెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు పంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. విచారణ అనంతరం పోలీసుల ప్రొడక్షన్‌తో నాయుడు నాగార్జునరెడ్డి బయటకు వెళ్లారు.

పూజలు నిర్వహిస్తున్న బాచిన కృష్ణ చైతన్య

కృష్ణ చైతన్య ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి- సంతమాగులూరు

మండల పరిధిలోని పుట్టావారిపాలెం గ్రామంలోశ్రీ హనుమత్ సీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండ రామస్వామి వారి జీవద్వజ పున్ణ ప్రతిష్ట మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ఆగమ ప్రవర శ్రీమాన్ రొంపిచర్ల వెంకట సత్యనారాయణ చార్యులు, తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర వేద విద్యాలయ అధ్యాపకుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్, వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కష్ణ చైతన్య, వైసిపి రాష్ట్ర కార్యదర్శి అట్ల చిన్న వెంకటరెడ్డి స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి అడవి శ్రీనివాసరావు, సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

60 మందికి కంటి పరీక్షలు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు గ్రామ రైతు భరోసా కేంద్రంలో వైఎస్ఆర్ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరుణరాణి ఆధ్వర్యంలో 60 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేస్తున్న సాల్మన్ రాజ్

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-భట్టిప్రోలు

చుండూరు మండలం మండురు గ్రామంలో ఇటీవల చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో గృహాలు దగ్ధమమై సర్వం కోల్పోయి నిరాశ్రయులైన పిల్లి భూషణం కుటుంబానికి గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిత్యాసర సరుకులు. సామగ్రి అందజేశారు. రెండు మంచాలు,డ్రెస్సింగ్ టేబుల్, బీరువా,కుర్చీలు,వంట పాత్రలు, ఇతర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు యాన్నం సురేష్,క్రాప నాని,యల్లమాటి దాసు వంపుగాని గురవయ్య పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న హైకోర్టు జడ్జి

హైకోర్టు జడ్జి ప్రత్యేక పూజలు

కొల్లూరు : ఆధ్యాత్మిక జీవితంలో ఎంతో ఆనందంగా ఉంటుదని హైకోర్టు జడ్జి బి.కష్ణమోహన్ తెలిపారు. మండల పరిధిలోని చిలుమూరు గ్రామంలోని రామేశ్వర క్షేత్రాన్ని బుధవారం హైకోర్టు జడ్జి సందర్శించారు. తొలుత రాహువు, కేతువు, విగ్రహాల మందిరానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ చిలుమూరులోని ఉభయ రామేశ్వర క్షేత్రం ఎంతో పేరుగాంచిన క్షేత్రమని తెలిపారు. స్వామి వారిని దర్శించుకోవడం తమ అదష్టంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు

సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మోపిదేవి

సచివాలయ వ్యవస్థతో

ప్రజలకు మెరుగైన సేవలు : మోపిదేవి

ప్రజాశక్తి- చెరుకుపల్లి

గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నట్లు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు తెలిపారు. మండల పరిధిలోని పొన్నపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎంపీ మోపిదేవి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో గ్రామ సచివాలయ వ్యవస్థ ప్రారంభించి పలు సంక్షేమ పథకాలు, ప్రజలకు అవసరమైన అన్ని పనులను తమ గ్రామాల్లోనే పొందే సౌకర్యం కల్పించి నూతన శకానికి నాంది పలికిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ దేశంలోనే విప్లవాత్మ మార్పులను సష్టించిందన్నారు. ఈ కార్యక్రమంలో బుడ చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు, వైసిపి మండల కన్వీనర్ పైన ఏడుకొండల రెడ్డి, ఎంపీపీ రత్న ప్రసాద్, జడ్‌పిటిసి మర్రివాడ వెంకట పావని ప్రసాద్, వైస్ ఎంపీపీ పైనం రంగారెడ్డి, పైన బసవ పున్నమ్మ, మాజీ ఎంపీపీ చన్ను కోటేశ్వరరావు, తహశీల్దారు మల్లికార్జునరావు, ఎంపిడిఒ శ్రీనివాసరావు, బండారు రామారావు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

టంగుటూరులో మండలం రావివారిపాలెం గ్రామంలో అంగన్‌వాడీ కార్యకర్తను ట్రాక్టర్‌తో ఢీకొట్టి హత్య చేయడాన్ని నిరసిస్తూ అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బాపట్లలో బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖ మాట్లాడుతూ హను మాయమ్మను ట్రాక్టర్‌తో ఢీకొట్టి హత్య చేసిన కొండలరావును కఠినంగా శిక్షించాలన్నారు. మృతురాలి కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్సగ్రేషియా ఇవ్వాలన్నారు. మృతుడి కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. జిల్లా అధ్యక్షుడు ఝాన్సీ మాట్లాడుతూ అంగన్‌వాడీలను మానసిక ఒత్తిడికి గురిచేయడం తగదన్నారు. అంగన్‌వాడీలపై రాజకీయ వేధింపులు అరికట్టాలన్నారు. మహిళా క్రీడాకారులను శారీరకంగా వేధించిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు..అనంతరం ఐసిడిఎస్ పీడీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శైలజ, హేమ, శేషు, మేరీ, రాణి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్త హత్య హేయమైన చర్య

ఎస్‌సి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు వలపర్ల సుబ్బారావు

ప్రజాశక్తి- అద్దంకి

టంగుటూరు మండలం రావివారిపాలెం గ్రామంలో అంగన్‌వాడీ కార్యకర్త హనువ వాయమ్మను ట్రాక్టర్‌తో తొక్కించి హత్య చేయడం హేయమైన చర్య అని ఎస్‌సి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు వలపర్ల సుబ్బారావు తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో అద్దంకి నియోజక వర్గ ఎస్‌సి సెల్ నాయకులు బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ గతంలో దళిత వైద్యుడు డాక్టర్ సుధాకర్‌ను నడిరోడ్డుపై పెడరెక్కల విరిచి దారుణంగా హింసించినట్లు తెలిపారు. ప్రస్తుతం అంగన్‌వాడీ కార్యకర్త హనుమాయమ్మను అతి కిరాతకంగా ట్రాక్టర్‌తో తొక్కించి పట్ట పగలే హత్య చేసినట్లు తెలిపారు. మనుషులను చంపే రాక్షస రాజకీయ క్రీడ ముఖ్యమంత్రి జగన్ ఏకైక లక్ష్యమనితెలిపారు. రాబోవు రోజుల్లో పార్టీలకతీతంగా దళిత సోదరులందరూ ఏకమై జగన్‌ను పాతాళంలోకి తొక్కివేయాలన్నారు. రాష్ట్రంలో దళితులు బతికి బట్ట కట్టే అవకాశమే లేదని ఆయన తెలిపారు. అద్దంకి నియోజకవర్గం అధికార ప్రతినిధి అంక నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ మాట తప్పడం మడమ తిప్పడంతో పాటు సంక్షేమ పథకాల పేరిట దళితులు, ప్రజలందరికీ కూడా బటన్ నొక్కి వారి జేబులు నింపుకుంటున్నారని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి జ్యోతి రామారావు ,దిలీప్ ,సామేలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వలపర్ల సుబ్బారావు

ప్రజాశక్తి 5
గురువారం 8 జూన్ 2023

మున్సిపల్ కార్మికులకు

ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలి
- సంక్షేమ పథకాలు అమలుచేయాలి
- యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణ్

మార్కాపురంలో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతూ గత నెల 31న హిందూపురంలో ప్రారంభమైన రాష్ట్ర జాతా రాష్ట్రమంతా పర్యటిస్తూ బుధవారం మార్కాపురం చేరుకుంది. ఈ రాష్ట్ర జాతాకు స్థానిక యూనియన్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మార్కాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, మున్సిపల్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు మున్సిపల్ కార్మికులందరికీ వర్తింపజేయాలన్నారు. మున్సిపల్ కార్మికుల పరిష్కారం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఆప్కాస్ పరిధిలోకి మున్సిపల్ కార్మికులందరినీ తీసుకొచ్చి.. మోసం చేశారని జీతాలు సక్రమంగా రాకపోవడం.. పిఎఫ్, ఈఎస్ఐ వంటి సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కార్మికులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి డికేఎం రఫీ మాట్లాడుతూ హెల్త్ అలవెన్స్, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంజనీరింగ్ కార్మికులకు అమలు చేయకపోవడం వంటి చర్యలతో కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్షత చూపిస్తోందన్నారు. సంవత్సరాల తరబడి పని చేస్తున్న మున్సిపల్ కార్మికులను, ఔట్‌సోర్సింగ్ కార్మికులను, అప్కాస్ పరిధిలో ఉన్న కార్మికులందరినీ కూడా చేర్చి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ జాతా ఈ నెల 8వ తేదీన జాతా విజయవాడలో ముగుస్తుందని, ముగింపు సందర్భంగా బహిరంగ సభ జరుగుతుందని, బహిరంగ సభలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ జాతా బందంలో రాష్ట్ర కార్యదర్శి నాగేంద్రబాబు, ఏటీఎం నాగరాజు, లక్ష్మీనారాయణ, గోపి, ప్రకాశం జిల్లా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.రుబెన్ మున్సిపల్ యూనియన్ నాయకులు జి హరి,జిపి తిరుమలయ్య, పిఎ బ్రహ్మం, ఏ.రమణ, పి.సలాం ఖాన్, ఎస్.కె.ఇమాంసా, ఎంసిహెచ్ అల్లూరయ్య, చెన్నకేశవులు, నాసరయ్య, రషీద్, సుబ్బారెడ్డి, పి శ్రీను, శేఖర్, గురునాథం, షేక్ యూసుఫ్, నాగేంద్ర, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఒంగోలుకు చేరిన జాతాలో మాట్లాడుతున్న నాయకులు

ఒంగోలు కలెక్టరేట్: మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, మున్సిపల్ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని మే 31 నుండి జూన్ 9 వరకు జరిగే రాష్ట్ర ప్రచారజాతా బుధవారం ఒంగోలుకు వచ్చింది. ఒంగోలు నగర కమిటీ రాష్ట్ర జాతాకి స్వాగతం పలికింది. తదుపరి కొత్త కూరగాయల మార్కెట్‌లోని రెండవ మస్టర్ పాయింట్ వద్ద యూనియన్ వర్కింగ్ సెక్రటరీ శ్రీరామ్ శ్రీనివాసరావు అధ్యక్షతన సభ నిర్వహించారు. సభను ఉద్దేశించి రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పోరాటం చేయవలసి వస్తుందన్నారు. ఐక్యతతో పోరాటం చేయాలని, కోవిడ్ పేరుతో ఉన్న కార్మికుల్ని ఆప్కాస్ కు చేర్చి వేతన సవరణ చేయాలని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, అధ్యక్ష, కార్యదర్శులు కె.గోపి, యు.రత్నకుమారి, నాయకులు బాలకృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌డిఒ అజయ్‌కుమార్

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినచర్యలు

ఆర్‌డిఒ అజయ్‌కుమార్

ప్రజాశక్తి-పామూరు

బాధ్యతలు మరిచి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని కనిగిరి ఆర్‌డిఒ టి.అజయ్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం ఎంపిడిఒ కార్యాలయంలో బిఎల్‌ఒల సమావేశం తహశీల్దార్ జ్వాలా నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌డిఒ అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణపై శ్రద్ధ పెట్టాలన్నారు. ఓట్ల చేర్పులలో 80 సంవత్సరాలు దాటిన లిస్టు తయారుచేయాలని, వివాహాలు అయ్యి.. వెళ్లిపోయిన వారి పేర్లను తొలగించాలని, చనిపోయిన వారిని గుర్తించి తొలగించాలని బిఎల్‌ఒలకు సూచించారు. నాయకుల ఒత్తిడికి తలవంచొద్దని, ప్రతి బిఎల్‌ఒ ప్రతి ఇంటికీ వెళ్లి పరిశీలించి ఓటర్ల లిస్టు పూర్తి చేయాలని తెలిపారు. ఆధార్ అనుసంధానం 70 శాతమే ఉందని అది కూడా 100 శాతం అయ్యేలా చూడాలన్నారు. మరలా ఒక వారంలో సమావేశం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ పూర్తి ఆధారాలు, రికార్డులతో రావాలని సూచించారు.

గడ్డి విత్తనాలు పంపిణీ చేస్తున్న జేడీ డాక్టర్ బేబీరాణి

పశు పోషకులు జాగ్రత్తలు పాటించాలి..

జేడీ డాక్టర్ బేబీరాణి

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలోని పశుపోషకులు వేసవిలో తగు జాగ్రత్తలు పాటించి రక్షణ పొందాలని పశుసంవర్ధక శాఖ జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ సూచించారు. బుధవారం మండలంలోని ఎం.నిడమలూరు పశువైద్య కేంద్రాన్ని జేడీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జెడి మాట్లాడుతూ జగనన్న పాల వెల్లువ వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. పాడి రైతులకు సబ్సిడీపై గేదెలు, గడ్డి విత్తనాలు, సంపూర్ణ మిశ్రమ దాణా అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామ రైతులకు సబ్సిడీపై గడ్డి విత్తనాలను పంపిణీ చేశారు. పశు పోషకుల కోసం ప్రభుత్వం అందించే ప్రయోజనాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని జేడీ బేబీ రాణి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎం.నిడమలూరు పశువైద్యాధికారి వై.ధనలక్ష్మి, పశువైద్య సహాయకులు పి.శేఖర్‌బాబు, సిహెచ్.శ్రీను, గ్రామ పశు పోషకులు పాల్గొన్నారు.

చిల్లచెట్లను తొలగిస్తున్న దృశ్యం

చిల్లచెట్లు తొలగింపు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని గొట్లగట్టు గ్రామపంచాయతీ, నాయుడుపేట ఎస్సీ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా చిల్లచెట్లు పెరిగాయి. ప్రయాణికులకు ఇబ్బందిగా ఉండటంతో స్పందించిన సర్పంచ్ పెరిక సుఖ్‌దేవ్ బుధవారం దగ్గరుండి పరిశుభ్రత పనులు చేయించారు. దీంతో ప్రయాణికులు, బాటసారులు సర్పంచ్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

హనుమాయమ్మ హత్యతో

రాజకీయ పార్టీలకు సంబంధం లేదు..

వైసిపి కొండపి ఇన్‌ఛార్జి అశోక్‌బాబు

ప్రజాశక్తి-టంగుటూరు

మాట్లాడుతున్న అశోక్‌బాబు

టంగుటూరు పంచాయతీ పరిధిలో రావివారి పాలెంలో అంగన్వాడీ కార్యకర్త సవలం హనుమాయమ్మ హత్య పూర్తిగా వ్యక్తిగత కారణాల నేపథ్యంలోనే జరిగిందని కొండపి నియోజకవర్గం వైసీపీ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు స్పష్టం చేశారు. హనుమాయమ్మ హత్యకు, రాజకీయ పార్టీలకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మరుగుదొడ్ల స్కాం నుండి నియోజకవర్గ ప్రజల దష్టిని మరల్చేందుకే హనుమాయమ్మ హత్యను రాజకీయంగా వాడుకుంటున్నాడని విమర్శించారు. బాధితులు, నిందితులు ఇరువురూ ఇతర కులాలకు చెందిన వారైతే రాజకీయ కోణానికి ఆస్కారం ఉంటుందని, ఇద్దరూ ఒకే సామాజిక వర్గంతో పాటు బంధువులే అని వరికూటి వివరణ ఇచ్చారు. ఇది పూర్తిగా వ్యక్తిగత కారణాల వల్ల జరిగిన హత్య అని, ఎమ్మెల్యే స్వామి మాటలను పక్కనపెట్టి టీడీపీ జిల్లా, రాష్ట్ర నాయకులు గ్రామంలో వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. కార్యక్రమంలో వైసీపీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షులు చింతపల్లి హరిబాబు, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

శిక్షణా తరగతులలో పాల్గొన్న చిన్నారులు

పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ

ప్రజాశక్తి-శింగరాయకొండ

పూర్వ ప్రాథమిక విద్యపై బుధవారం సింగరాయకొండ షాదిఖానాలో టంగుటూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ సిహెచ్ మల్లీశ్వరి ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహించారు. మూడు నుంచి ఐదు సంవత్సరాలు పిల్లలకు ప్రీస్కూలు కార్యక్రమం వలన కలిగే ఉపయోగాలను వివరించారు. ఇసిసిఇ ట్రైనర్ మల్లంపాటి వెంకటలక్ష్మి శిక్షణ గురించి వివరించారు. ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.రాజేశ్వరి యాప్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఎస్కె.రిజ్వానా, ఎస్వి.నాగలక్ష్మి, జి.జ్యోతి, సింగరాయకొండ మండలంలోని 70 మంది అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీలో

అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

ప్రజాశక్తి-కనిగిరి

రేషన్ పంపిణీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్‌గఫార్ పేర్కొన్నారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో జరుగుతున్న రేషన్ పంపిణీని ఆయన పరిశీలించారు. లబ్ధిదారులతో ఆయన మాట్లాడి ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

రేషన్ లబ్ధిదారులతో మాట్లాడుతున్న అబ్దుల్‌గఫార్

మృతుని కుటుంబానికి పరామర్శ

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని గార్లపేట రోడ్డులో జరిగిన రోడ్డుప్రమాదంలో మృతిచెందిన సుబ్బరాయుడు మృతదేహాన్ని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ సందర్శించి.. నివాళులర్పించారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు.

వైసీపీ పాలనలో మహిళలకు రక్షణేదీ.?

ప్రభుత్వాన్ని ప్రశ్నించిన టిడిపి నేత సునీత

ప్రజాశక్తి-టంగుటూరు

వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన ఈ నాలుగేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై అనేక అఘాయిత్యాలు, అత్యాచారాలు, హత్యలు పెరిగిపోయాయని, రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తుందని డ్వాక్రా సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆచంట సునీత విమర్శించారు. టంగుటూరు పంచాయతీ పరిధిలోని రావివారి పాలెంలో హత్యకు గురైన అంగన్వాడీ కార్యకర్త హనుమాయమ్మ భౌతిక కాయాన్ని బుధవారం పలువురు రాష్ట్ర తెలుగు మహిళా నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాయమ్మ హత్యకు గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రమంతటా రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతుందనడానికి ఈ ఘటనే ప్రత్యక్ష ఉదాహరణ అన్నారు. హత్యకు కారకులైన నిందితుడిని వెంటనే అదుపులోకి తీసుకొని కఠినంగా శిక్షించాలని, హనుమాయమ్మ కుటుంబానికి అన్ని విధాల న్యాయం చేకూరేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం హనుమాయమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని, తెలుగుదేశం పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, నందిగామ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జి తంగిరాల సౌమ్య, రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ వెంకటరత్నం, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి టి అనంతమ్మ, అంగన్వాడి మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ నీరజ్ పాల్గొన్నారు.

హనుమాయమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సునీత

ప్రతి గడపలో సంతోషాన్ని నింపుతాం..

ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్రంలోని ప్రతి గడపలో సంతోషాన్ని నింపేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి చెప్పారు. మార్కాపురం మున్సిపాలిటీలోని 11వ వార్డులో బుధవారం జరిగిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ వార్డు కౌన్సిలర్ మల్లాపురం దేవకరుణమ్మ, ఆ వార్డు వైసిపి ఇన్‌చార్జి ఎం.ఉత్తమ్‌కుమార్‌లు ఎమ్మెల్యే నాగార్జునరెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటా జనంతో మాట్లాడుతూ ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ముందుకు సాగారు. అర్హత కలిగిన ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సాంకేతిక లోపంతో ఎవరికైనా రాకపోతే వాలంటీర్ల ద్వారా సమస్య పరిష్కరించుకోవచ్చన్నారు. వారితో కూడా ఆ సమస్య పరిష్కారం కాని పక్షంలో తనవద్దకు రావాలని కోరారు. గతంలో ఏ ప్రభుత్వంలోనూ వివక్ష లేకుండా పథకాలు అందించలేదన్నారు. పార్టీ, కులం, మతం చూడకుండా సిఎం జగన్ అందిస్తున్నారని తెలిపారు. పరిపాలన కూడా సచివాలయ వ్యవస్థతో మరింత దగ్గరైందన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి అందరం అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, వైసిపి ముఖ్య నాయకుడు కుందురు కృష్ణమోహన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, వైసిపి నాయకులు షేక్ కరీంబాష తదితరులు పాల్గొన్నారు.

మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

రికార్డులు పరిశీలిస్తున్న కార్యదర్శి ఆదిలక్ష్మి

గ్రంథాలయంలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల పట్టణంలోని శాఖ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి సంతప్తి వ్యక్తపరిచారు. గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా నిర్వహిస్తున్న క్లాసుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముచ్చటించారు. సంతప్తి చెందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయానికి పాఠకులు ఎక్కువమంది వచ్చేలా విద్యార్థులు, యువతలో చైతన్యం తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాపాలకులు వై.వెంకటేశ్వరరెడ్డి, డివి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు..

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలను కోల్పోయే అవకాశం ఉందని ఎస్సై జి కోటయ్య తెలిపారు. బుధవారం ఆయన యర్రగొండపాలెం పట్టణంలోని ప్రధాన రహదారుల్లో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి-కొండపి

ప్రతి విద్యార్థీ ఎంతోకొంత సమయం కేటాయించుకొని గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథపాలకుడు బి.కోటేశ్వరరావు తెలిపారు. బుధవారం నాడు కొండపి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి 12 మంది విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో విద్యార్థులతో పుస్తక పఠనం, కథలు చెప్పటం, పాటల పోటీలు, నృత్య పోటీలు నిర్వహించారు.

ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బుర్రా

సందడిగా బుడ్డారెడ్డిపల్లి

ప్రజాశక్తి-పిసిపల్లి

సందడిగా సరదాగా బుడ్డారెడ్డిపల్లి సోమ వారం నుండి బుధ వారం వరకు ఆనందో త్సవాలతో సా గింది. ప్రముఖ ఆడిటర్ నారపు రెడ్డి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కోదండరామస్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం నుండి బుధవారం వరకు జరిగింది. ఈ సందర్భంగా బుడ్డారెడ్డిపల్లి నుండి వలసలు వెళ్ళిన వారు సుమారు 400 కుటుంబాలు ఆంధ్రాతోపాటు తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, ఛతీస్‌ఘడ్‌లకు వెళ్ళిన వారు ఆది, సోమవారాలల్లో బుడ్డారెడ్డిపల్లికి చేరారు. వీరితోపాటు వీరి బంధువులు, స్నేహితులు, రావడంతో బుడ్డారెడ్డిపల్లి అంతా సందడి నెలకొంది. డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు అందరూ ఒక చోటకు చేరడంతో పాత జ్ఞపకాలను నెమరువేసుకుంటూ ఆనందోత్సవాలతో సరదాగా గడిపారు. బుధవారం విగ్రహ ప్రతిష్ట, ధ్వజ స్థంబం ఏర్పాటు కార్యక్రమానికి కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదన్‌యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొండ్రెడ్డి నాగేశ్వరరెడ్డి, తెనాలిలో మునిసిపల్ మాజీ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్‌లు పెండ్యాల వెంకటరావు, పెండ్యాల సుబ్బారావు, విజయవాడలో నివాసం ఉంటున్న ఆర్యవైశ్య ప్రముఖులు పెండ్యాల వెంకటేశ్వరరావు, కొండ్రెడ్డి పెద్దనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైవోల్టేజీతో గృహోపకరణాలు దగ్ధం

భయాందోళనతో బయటకు పరుగులు తీసిన గృహస్తులు

ప్రజాశక్తి-కంభం రూరల్

హైవోల్టేజీ కారణంగా కంభంలోని వై.జంక్షన్ సమీపంలో పలు గహాలలో మంగళవారం రాత్రి ఏసీలు, కూలర్‌లు, ఫ్యాన్లు, లైట్లు, స్విచ్ బోర్డులు కాలిపోయాయి.. ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భయంతో గహాల నుండి బయటకు పరిగెత్తారు. ఒక్కొక్కరికి వేలాది రూపాయల నష్టం వాటిల్లిందని గహస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులకు ఫోన్లు చేసినా సమాధానం లేదన్నారు. సుమారు 50 నుండి 60 గహాలలో విద్యుత్ పరికరాలు కాలిపోయాయి. రాత్రి 11 గంటల నుండి బుధవారం ఉదయం వరకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

భయాందోళనకు గురైన స్థానికులు

కాలిపోయిన టీవీ

మాతాశిశు మరణాలు తగ్గించేందుకు కృషి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మాతాశిశు మరణాలు తగ్గించేందుకు కృషి చేయాలని కేర్ క్యాంపెయిన్ ప్రోగ్రాం సౌత్ జోన్ అసోసియేట్ డాక్టర్ వాసవి, డాక్టర్ లావణ్య తెలిపారు. బుధవారం యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో వైద్యులకు, సిబ్బందికి కేర్ క్యాంపెయిన్ ప్రోగ్రాంలో భాగంగా గర్భిణీలు కాన్పు తర్వాత పుట్టిన బిడ్డల సంరక్షణ, ఆహారం గురించి, మూఢనమ్మకాలు లేకుండా ఎలా సంరక్షించుకోవాలో తెలిపారు. దీని వల్ల సరైన పద్దతిలో పుట్టిన బిడ్డలకు పాలు ఇవ్వడం పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు, గైనకాలజిస్టు డాక్టర్ రాంజీ నాయక్, డాక్టర్ సుస్మా, పిల్లల వైద్యులు డాక్టర్ రవిచంద్రారెడ్డి, డాక్టర్ కేటిసి శ్రీనివాసరావుతో పాటు వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైద్యులు

విశ్వాస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అంతర్జాతీయ ప్రమాణాలతో ఒంగోలు నగరంలో యువ వైద్యుల ఆధ్వర్యంలో అధునాతన సాంకేతిక వైద్య పరికరాలు, సౌకర్యాలతో విశ్వాస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించటం సంతోషదాయకమని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. స్థానిక కర్నూలు రోడ్డులో విశ్వాస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను బుధవారం. ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ యర్రం నాగార్జున రెడ్డి, డాక్టర్ కొండారెడ్డి రాధిక మాట్లాడుతూ హాస్పిటల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఈనెల 7 నుంచి 21 వరకు ఓపి సేవలు ఉచితమన్నారు. కార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎపి శాప్‌నెట్ ఛైర్మన్ బాచిన కృష్ణచైతన్య, మాజీ శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాదరెడ్డి, వైసిపి యువ నాయకులు బాలినేని ప్రణీత్ రెడ్డి, డియం హెచ్ ఎస్. డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ జాలాది మణిబాబు, జయంతి నర్సింగ్ హోమ్ డి. కోదండరామిరెడ్డి, ఐఎంఎ మాజి అధ్యక్షులు డాక్టర్ ఆర్.జయశేఖర్, సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కె.సి. మాల్యాద్రి నాయుడు ప్రముఖ డాక్టర్లు, నగర ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న బాలినేని

పిడుగు పడి కార్మికుడు మృతి

ప్రజాశక్తి-త్రిపురాంతకం

పిడుగు పడి ఒక కార్మికుడు మృతి చెందిన ఘటన త్రిపురాంతకం మండలంలోని సోమేపల్లి అడ్డరోడ్డు వద్ద గల దండా లింగారెడ్డి ఇటుకల బట్టీలో బుధవారం చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం.. బతుకుదెరువు కోసం కాకినాడ జిల్లా కాజునూరు మండలం ఉప్పెలి గ్రామానికి చెందిన 17 కుటుంబాల పేదలు త్రిపురాంతకానికి వలస కూలీలుగా వచ్చి సోమేపల్లి అడ్డరోడ్డు వద్ద గల దండా లింగారెడ్డి ఇటుకల బట్టీలో పనిచేస్తూ జీవనం గడుపుతున్నారు. బుధవారం అక్కడ పిడుగు పడింది. దీంతో బుంగా సూర్యనారాయణ (60) అనే కార్మికుడు అక్కడిక్కడే మృతి చెందాడు. మృతునికి ఐదుగురు సంతానం ఉన్నారు. బతుకుదెరువు కోసం వచ్చి మృత్యువాత పడటంతో వలస కూలీల కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

మృతిచెందిన సూర్యనారాయణ

కందులను పరామర్శిస్తున్న నూకసాని బాలాజీ

మాజీ ఎమ్మెల్యే 'కందుల'కు పరామర్శ

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లో కందుల విశ్రాంతి తీసుకుంటున్నారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ, గుంటూరు జిల్లా వినుకొండ మాజీ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు, టిడిపి మార్కాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు తదితరులు బుధవారం పరామర్శించారు. కందుల నారాయణరెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

పొగాకు సరాసరి ధర రూ.209.57

ప్రజాశక్తి-కొండపి

కొండపి వేలం కేంద్రంలో బుదవారం నాడు సరాసరి ధర కిలో రూ.209.57 పలికిందని వేలం నిర్వహణాధికారి ఎస్.రామారావు తెలిపారు. వేలం కేంద్రానికి నేతివారిపాలెం, రామచంద్రపురం గ్రామాలకు చెందిన పొగాకు రైతులు 981 బేళ్లను అమ్మకానికి ఉంచారు. అందులో 903 బేళ్ల కొనుగోలు చేయగా మిగిలిన 78 బేళ్లు వివిధ కారణాల చేత ఇంటికి తిరుగుముఖం పట్టాయి. అత్యధిక ధర కిలో రూ.213, అత్యల్ప ధర కిలో రూ.150, సరాసరి ధర కిలో రూ.209.57 పలికిందన్నారు.

పూర్తి సబ్సిడీతో పండ్ల తోటల పెంపకం

ఏపివో మహాలక్ష్మి

ప్రజాశక్తి-కొండపి

వ్యవసాయ పరమావధిగా పెట్టుకున్న రైతన్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో 100 శాతం సబ్సిడీతో పండ్లతోటల పెంపకం చేపట్టవచ్చని ఏపివో మహాలక్ష్మి తెలిపారు. బుదవారం ఏపివో కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ భూమి రైతుకు బంగారం కంటే విలువైనదన్నారు. భూగర్భ జలాలు ఇంకిపోయి మాగాణి ప్రాంతాలు బీళ్లుగా మారుతున్న ఈ తరుణంలో రైతున్నలకు ఇది మంచి అవకాశమన్నారు. సన్నకారు రైతు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవడం కోసం వివిధ రకాల పండ్లతోటలు, పూలతోటలను పెంచుకొని సుస్థిర ఆర్థికాబివృద్ధిని పొందువచ్చన్నారు.

భూ ఫిర్యాదులపై విచారణ

ప్రజాశక్తి-అర్ధవీడు

మండలంలోని పాపినేనిపల్లె గ్రామ ఇలాకా పరిధిలోని భూ ఫిర్యాదులపై విచారణ నిమిత్తం కనిగిరి ఆర్డీవో అజయ్‌కుమార్ అర్ధవీడు తహశీల్దార్ కార్యాలయానికి వచ్చారు. అనంతరం ఫిర్యాదుదారు అయిన రైతు నగురూరి రంగారెడ్డిని, కొత్తూరు వెంకటేశ్వరరెడ్డిని కార్యాలయానికి పిలిపించి వీరి సమస్యలపై విచారించారు. ఈ విషయంపై పలు ప్రశ్నలు తలెత్తడంతో మరలా భూములు సర్వే చేయించి సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేశారు.

బిజెపి ఎంపీని అరెస్టు చేయాలని నిరసన

ప్రజాశక్తి- కంభం రూరల్

మహిళా రెజ్లర్ల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని కోరుతూ భారతీయ రెజ్లర్లు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా స్థానిక కందులాపురం సెంటర్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజా సంఘాలు బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు తోట తిరుపతిరావు మాట్లాడుతూ దేశానికి పతకాలు సాధించి పెట్టిన రెజ్లర్లపై అసభ్యంగా ప్రవర్తించిన ఎంపీని అరెస్టు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకే మాయని మచ్చ అని తెలిపారు. బిజెపి ప్రభుత్వం హయాంలో

నిరసన తెలుపుతున్న నాయకులు

మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు పెరిగిపోయినాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆవాజ్ కమిటీ జిల్లా నాయకులు షంషీర్ బేగ్ మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రెజ్లర్లకు న్యాయం చేయాలన్నారు. జాతీయస్థాయిలో పేరుగాంచిన వారికే న్యాయం జరగకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆయన ఆవేదన వ్యక్తం చేశార. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రంగనాథ నందు, సిఐటియు నాయకులు ఎం. వెంకట్, గాలయ్య, పలక రిక్షా యూనియన్ నాయకుడు గురప్ప, ఆటో యూనియన్ నాయకులు రాజు, అంకయ్య, సివిల్ సప్లై కార్మిక సంఘం నాయకుడు రంగయ్య బాల గురవయ్య, వెల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఉమయ్య, బిఎస్‌పి నాయకుడు ఆర్. శ్రీనివాస్ పాల్గొన్నారు

అర్హులకు సొంతిల్లే లక్ష్యం : బూచేపల్లి

ప్రజాశక్తి-చీమకుర్తి

శంకుస్థాపనలో బూచేపల్లి వెంకాయమ్మ

అర్హులందరికీ సొంత ఇల్లు ఉండాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి లక్ష్యమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. చీమకుర్తిలోని 20వ వార్డులో ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకరబాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డితో కలిసి వెంకాయమ్మ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగవరం రోడ్డు, కెవిపాలెం, శిద్దావారి మిల్లు సెంటర్, అగ్రహారం లేఅవుట్‌లలో జగనన్న కాలనీలలో ఏర్పాటు చేయనున్న ఆర్చీల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం వెంకాయమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి గృహం కట్టించి ఇచ్చినట్లు తెలిపారు. జగనన్న కాలనీలలో సమస్యలు ఉంటే అధికారులు పరిష్కరించాలన్నారు. అర్హులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల చైర్మన్ చల్లా అంకులు, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు కె. శేఖరరెడ్డి, యూత్ అధ్యక్షుడు మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, తహశీల్దారు పిన్నిక మధుసూధనరావు, నగరం పంచాయతీ కమిషనర్ ఎస్‌కె. ఫజులుల్లా, కౌన్సిలర్లు సుందరరామిరెడ్డి,ఎస్‌కె. ఖాజా, రామబ్రహ్మం, తప్పెట బాబూరావు, గంగయ్య, జి.చంద్ర, పత్తి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకులు

వైసిపి నాయకులు అరాచక శక్తులు

ప్రజాశక్తి-రేపల్లె

వైసిపి నాయకులు అరాచక శక్తులుగా వ్యవహరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి నాయకులు ప్రజాస్వామ్య విలువలకు పాతరేస్తూ ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడితే సహించేది లేదని హెచ్చరించారు. మండల పరిధిలోని చెన్నుపల్లి వారిపాలెంలో జనసేన పార్టీ కార్యకర్తలు హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఫ్లెక్సిని తొలగించక పోతే మీ అంతుచూస్తామని బెదిరించడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు రాసంశెట్టి మహేష్, మండల అధ్యక్షుడు ఆర్. జానకయ్య, ఉపాధ్యక్షుడు జీ.లక్ష్మణరావు, సర్పంచి ఎం. జయరామయ్య, పవన్ కళ్యాణ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చిన్న జీయ్యర్ స్వామి

జీవరాశులకు శత్రువు మానవుడే

చినజీయర్ స్వామి

ప్రజాశక్తి-పర్చూరు

సృష్టిలో జీవరాశున్నిటికీ శత్రువు మానవుడేనని చినజీయర్ స్వామి తెలిపారు. పర్చూరు వైజంక్షన్‌లో ఇటీవల ప్రతిష్ఠించిన అభయాంజనేయస్వామి ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని త్రిదండి చినజియ్యర్‌స్వామి బుధవారం ప్రారంభించారు. కళ్యాణ మండపం నిర్మాణానికి జనసేన నేత ఆలా అనిల్‌కుమార్ దంపతులు రూ.15 లక్షల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా చినజీయర్ స్వామి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ సూక్తి గురించి భక్తులకు హితోపదేశం చేశారు. ప్రస్తుత సమాజంలో మానవ సేవే మాధవసేవ అంటూ సృష్టిలోకల జీవరాసులన్నింటికీ శత్రువుగా మనిషి మారాడన్నారు. పక్షపాతం పాటించేవాడు భగవంతుడు కాడని, అతడు దెయ్యంతో సమానమని భక్తులకు వివరించాడు. గిరిజన మహిళ శబరి ఇచ్చిన పండ్లను రాముడు స్వీకరించాడన్నారు. రాముడు కోసం ప్రాణ త్యాగం చేసిన జటాయువు పక్షిని రాముడు మరిచిపోలేదన్నారు. అనంతరం కమిటీ సభ్యులు చినజీయ్యర్ స్వామిని సత్కరించి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో విగ్రహదాత ఎన్నారై చిమటా శ్రీనివాసరావు, ఆలా అనిల్‌కుమార్, కోట హరిప్రసాద్, రంగిశెట్టి ఆంజనేయులు, గాజుల రమేష్, కోట శ్రీనివాసరావు, తులసి అప్పారావు, కఠారి సురేంద్రబాబు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న బాచిన కృష్ణచైతన్య

పేదల సంక్షేమమే ధ్యేయం : బాచిన

ప్రజాశక్తి- సంతమాగులూరు

పేదల సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్, వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కష్ణ చైతన్య తెలిపారు. మండల పరిధిలోని పాత మాగులూరు గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, వైసిపి నాయకులు కష్ణ చైతన్యకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కృష్ణ చైతన్య వాలంటీర్లు, నాయకులు, అధికారులతో కలిసి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ కరోనా కష్టకాలం లోనూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. టిడిపి మహానాడులో చంద్రబాబు చెప్పిన మోసపూరిత మేనిఫెస్టోను రాష్ట్ర ప్రజలు ఏ ఒక్కరూ నమ్మరన్నారు. సంక్షేమ పాలనకు దేశంలోనే జగన్మోహన్ రెడ్డి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి అడవి శ్రీనివాసరావు, వైసిపి మండల కన్వీనర్ చింతా రామారావు, ఓరుగంటి కోటిరెడ్డి, నాగబోతు రామాంజనేయులు, ఓబులరెడ్డి, జిర్రా విజయబాబు, వి ముసరా రెడ్డి, బండి కోటిరెడ్డి, కష్ణారెడ్డి, సచివాలయ సిబ్బంది, సర్పంచులు పాల్గొన్నారు.

ఎంపిడిఒగా ప్రద్యుమ్న కుమార్

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు ఎంపిడిఒగా వి.ప్రద్యుమ్న కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అద్దంకి ఎంపిడిఒగా పనిచేస్తున్న ప్రద్యుమ్నకుమార్ బదిలీపై ఇక్కడకు వచ్చారు. గతంలో ఇక్కడ ఎంపిడిఒగా పనిచేస్తున్న లక్ష్మీదేవి సంతమాగులూరు బదిలీ అయ్యారు.

పెరిగిన కౌలు ఆదాయం

ప్రజాశక్తి-పర్చూరు

మండల పరిధిలోని ఉప్పుటూరు గ్రామంలోనున్న రెండు దేవాలయాలకు సంబంధించిన మాన్యం భూములు బుధవారం బహిరంగ వేలం నిర్వహించారు. కౌలు ఆదాయం అనూహ్యంగా పెరిగింది. పొలం దక్కించుకునేందుకు రైతులు పోటీ పడ్డారు. శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ మాన్యానికి చెందిన 6 ఎకరాలకు గతంలో రూ. 53 వేల ఆదాయం వచ్చింది. ప్రస్తుతం రూ.1.25 లక్షలకు ఆదాయం పెరిగింది. శ్రీ అమరేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన 16 ఎకరాల మాన్యానికి గతంలో రూ.2.87 లక్షల ఆదాయం వచ్చిందతి. ప్రస్తుతం రూ.3.46 లక్షలకు పెరిగింది. శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన 34.35 ఎకరాలకు గతంలో రూ.6.03 లక్షలు ఆదాయం కాగా, ప్రస్తుతం రూ. 6.31 లక్షలకు పెరిగింది. శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన రూ. 11.24 ఎకరాలకు రూ. 1.62 లక్షలు ఆదాయం సమకూరినట్లు ఇఒ శివనాగదాసు తెలిపారు.

ఓటరు జాబితా పరిశీలన

ప్రజాశక్తి-సిఎస్ పురం రూరల్

టిడిపి నాయకులు గ్రామాలలో పర్యటిస్తూ ఓటరు జాబితాను పరిశీలిస్తున్నారు. ముందస్తు ఎన్నికలు జరుగుతాయనే ప్రచారం నేపథ్యంలో పార్టీల బలాబలాలను తెలుసుకునేందుకు టిడిపి నాయకులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. టిడిపి మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మండలపురిధిలోని డిజిపేట, రేగులచెలక, ఎ.కొత్తపల్లి తదితర గ్రామాలలో పర్యటించారు. ఆయా గ్రామాలకు చెందిన ఓటరు జాబితాను పరిశీలించారు. పార్టీ బలాబలాలను అంచవేస్తున్నారు. పట్టణాల్లో ఉన్న వారి ఫోన్ నెంబర్లను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎ.కొత్తపల్లి సర్పంచి ముప్పాళ్ళ శ్యామల, విబైలు మాజీ సర్పంచి మాలకొండయ్య, డిజిపేట మాజీ ఎంపిటిసి గోదాసు జయ రాములు, తోట చిన్న, టిడిపి నాయకులు నన్నసాని వరలక్ష్మయ్య, కువ్వారపు యేసు రత్నం, ముప్పాళ్ళ నారాయణ రాజు, రామకష్ణ రాజు, తులబందుల ఈశ్వరయ్య, బత్తుల వెంకటాద్రి పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

నీటి కోసం రోడ్డెక్కిన జనం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలులోని అద్దేపల్లి దళితవాడకు గత నెల రోజులుగా తాగునీరు సరఫరా కావడంలేదని స్థానికులు వాపోతున్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ స్థానికులు బుధవారం రోడ్డుపై నిరపన తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న నీరు సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెల్లటూరు ఛానల్ సమీపంలో వేసిన బోర్లు పని చేయటం లేదని తెలిపారు. దీంతో తమకు తాగునీటి ఇక్కట్లు అందలేడని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు యడ్ల జయసిలరావు, కంభం సుధీర్, మహిళలు కోరారు.

వాళ్లు గ్రామంలోకి వస్తే

మాకు అభ్యంతరం లేదు

- అధికారులకు తేల్చి చెప్పేసిన గ్రామస్తులు
- సమాచారం ఇచ్చినా.. సమావేశానికి రాని ఫిర్యాదుదారులు
- మానవ హక్కుల కమిషనర్‌కు నివేదిక అందజేస్తామన్న అధికారుల బృందం

మత్స్యకారులతో మాట్లాడుతున్న అధికారులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

తమపై మానవ హక్కుల కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన వాళ్లు రాకుండా ప్రతిసారి పని మానుకొని మమ్మల్ని పిలిపిస్తున్నారని. శింగరాయకొండ మండలం ఊళ్ళపాలెం గ్రామ పంచాయతీలోని దేవళంపల్లిపాలెంకు చెందిన మత్స్యకారులు బుధవారం అధికారుల ముందు వాపోయారు. ఫిర్యాదు చేసిన వాళ్లు గ్రామంలోకి వస్తే తమకేమీ అభ్యంతరం లేదని చెప్పారు. బుధవారం సింగరాయకొండ తహాశీల్దార్ కార్యాలయంలో ఊళ్ళపాలెం పంచాయతీలోని దేవళంపల్లిపాలెంకు చెందిన కన్నా నాగరాజు కుటుంబాన్ని గ్రామ బహిష్కరణ చేశారని మానవ హక్కుల కమిషనర్‌ను ఆశ్రయించారు. దీనిపై జిల్లా జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు అడిషనల్ ఎస్పీ కె.నాగేశ్వరరావు, ఒంగోలు ఆర్‌డిఓ విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. మానవ హక్కుల కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన కన్నా నాగరాజు కుటుంబ సభ్యులు విచారణకు రాలేదు. గత నెలలో గ్రామంలో పెట్టిన విచారణ కూడా రాలేదని, అక్కడ కాకుండా తహాశీల్దార్ కార్యాలయంలో పెట్టినా కూడా బహిష్కరించామని ఫిర్యాదు చేస్తున్న వాళ్లు రావడం లేదని అధికారులు వివరించారు. అక్కడికొచ్చిన గ్రామస్తులతో అధికారుల బందం మాట్లాడారు. గ్రామంలోకి వస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదని, వాళ్లు ఎందుకు రావడం లేదో తెలియటం లేదన్నారు. ఇలా ప్రతిసారి సమావేశాలు పెట్టి.. ముందస్తుగా నోటీసులు ఇచ్చినా కూడా రావటం లేదని వివరించారు. దీనిపై మానవ హక్కుల కమిషనర్‌కు నివేదికను అందజేస్తామని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, ఏఎస్పి నాగేశ్వరరావు తెలిపారు. ఫిర్యాదు చేసినవారికి ఏడు రోజులు ముందు నోటీసులు ఇచ్చినా కూడా రాకపోవడం జరిగిందని, ఈ విషయాన్ని నివేదికలో అందజేసి మానవ హక్కుల కమిషనర్‌కు తెలియజేస్తామని అధికారులు వివరించారు. కార్యక్రమంలో తహాశీల్దార్ సిహెచ్.ఉష, ఎస్ఐ ఫిరోజా ఫాతిమా పాల్గొన్నారు.

సమన్వయంతో డ్రగ్స్ కట్టడి: జేసీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో మాదకద్రవ్యాల (డ్రగ్స్) సాగు, వినియోగం, రవాణా కట్టడికి సంబంధిత శాఖలు మరింత సమన్వయంతో పనిచేయాలని సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు స్పష్టం చేశారు. స్థానిక ప్రకాశం భవనంలో డ్రగ్స్ నివారణపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జెసి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో మాదకద్రవ్యాలను నివారించడానికి తీసుకుంటున్న చర్యలను ఏఎస్‌పి నాగేశ్వరరావు వివరించారు. అనంతరం జెసి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ చెక్ పోస్టుల వద్ద తనిఖీలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఒంగోలు జి.జి.హెచ్. లోని రిహాబిలిటేషన్ సెంటర్‌కు నెలకు సుమారు 200 కేసులు వస్తున్నాయని, వీటిల్లో కిశోర బాలలు ఎక్కువగా ఉంటున్నారని అధికారులు చెప్పగా అందుకు కారణాలను, నేపథ్యాన్ని గుర్తించి సమాజంలో మార్పు తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని జెసి తెలిపారు. సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, ఎస్ఇబి ఎస్‌పి అవులయ్య, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు, కనిగిరి ఆర్డీవో అజయ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, మార్కెటింగ్ ఏ.డి. ఉపేంద్ర, డిఎం,హెచ్ఒ డాక్టర్ ఎస్. రాజ్యలక్ష్మి, డిప్యూటీ డిఇఒ అనితారోజ్ రాణి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ భగవాన్ నాయక్, పంచాయతీ, వాణిజ్య పన్నులు, అటవీ, డ్రగ్స్ విభాగ అధికారులు పాల్గొన్నారు.

వ్యర్థాల తొలగింపునకు మనుషులొద్దు..

వ్యర్థాల తొలగింపు, శుభ్రపరిచే కార్యక్రమాలలో మనుషులను ఎట్టి పరిస్థితులలోనూ వినియోగించకుండా చూడాలని సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఇలాంటి పనులకు యంత్రాలను వినియోగించాలన్నారు. మాన్యువల్ స్కావెంజర్స్ వినియోగం నివారణపై బుధవారం ప్రకాశం భవనంలో ఆయన అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశం జరిగింది. ఇతర పారిశుధ్య కార్యకలాపాల కోసం వినియోగించే కార్మికుల సంక్షేమానికి కూడా ప్రాధాన్యం ఇచ్చేలా పర్యవేక్షించాలని జెసి ఆదేశించారు. వారికి అవసరమైన రక్షణ పరికరాలను ఔట్ సోర్సింగ్ సంస్థలు సమకూరుస్తున్నాయో లేదో తరచూ పరిశీలిస్తూ ఉండాలని సూచించారు.

● ఆదిమూలపు విశాల్ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

రాష్ట్ర మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తనయుడు, జార్జి విద్యాసంస్థల కార్యదర్శి, ఆదిమూలపు విశాల్ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం రాత్రి యర్రగొండపాలెంలోని మంత్రి సురేష్ క్యాంపు కార్యాలయంలో మొదట కేక్ కట్ చేశారు. అనంతరం విభిన్న ప్రతిభావంతులకు ట్రై స్కూటర్‌లు పంపిణీ చేశారు.

- ప్రజాశక్తి, యర్రగొండపాలెం

'ఉపాధి' పరిరక్షణ కోసం ఉద్యమిద్దాం

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు

మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పేదలకు దూరం చేసే చర్యలకు పాల్పడుతున్నదని, ఉపాధి హామీ పరిరక్షణకు ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు పిలుపునిచ్చారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దడాల సుబ్బారావు మాట్లాడుతూ కరోనా అనంతరం దేశ ఆర్థిక పరిస్థితులు మరింత క్షీణించాయని, ఇటువంటి స్థితిలో 60 శాతం పైగా ఉన్న గ్రామీణ ప్రజల జీవితాలు మెరుగుపడాలంటే ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్లో 2 లక్షల 60 వేల కోట్లు కేటాయించాలని, ఏడాదికి 200 రోజులు పని దినాలు కల్పించాలని దేశంలోని ఆర్థికవేత్తలు ప్రభుత్వానికి విన్నవిస్తున్నారన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెరగటానికి, దేశం సంక్షోభం నుంచి బయటపడటానికి ఉపాధి హామీని విస్తరించటం, నిధులు పెంచడమే మార్గమని మేధావులు చెబుతున్న మాట ప్రధాని మోడీ చెవికి ఎక్కడం లేదని విమర్శించారు. నిధులు పెంచకపోగా కేంద్ర బడ్జెట్‌లో ఇప్పటివరకు లక్ష కోట్లు కేటాయిస్తున్నా ఈ సంవత్సరం 60 వేల కోట్లకు కుదించారన్నారు. ఇటువంటి స్థితిలో దేశవ్యాప్తంగా పేదలను కదిలించి వ్యవసాయ కార్మిక సంఘం ఉద్యమాలకు సిద్ధం చేస్తుందని, ఇటీవల చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. రాబోవు కాలంలో గ్రామీణ పేదలను పెద్ద ఎత్తున కదిలించేందుకు సిద్ధమవుతున్నామని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలను పొమ్మనకుండా పొగ పెట్టినట్లు కేంద్రం వ్యవహరిస్తుందన్నారు. ఈనెల 15 నుండి 24 వరకు జిల్లా వ్యాప్తంగా విస్తతంగా ఉపాధి పని ప్రాంతాల్లో పర్యటిస్తామన్నారు. కరపత్రాలు ద్వారా వేతనదారులను చైతన్య పరుస్తామని, మండల జిల్లా ఆఫీసుల వద్ద ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు జాలా అంజయ్య, జిల్లా నాయకులు కెజి మస్తాన్, వెల్లంపల్లి ఆంజనేయులు, బడుగువెంకటేశ్వర్లు, వై.వీరనారాయణ, కంకణాల వెంకటేశ్వర్లు, ఉబ్బా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భూయజమాని సంతకంతో సంబంధం లేకుండా...

కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలి

కౌలు రైతుల సంఘం డిమాండ్

మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-టంగుటూరు

భూయజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని అందుకోసం చట్టంలో మార్పులు చేయాలనీ కోరుతూ ఈనెల 5వ తేదీ నుంచి 10 వ తేది వరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న జీబు యాత్రాలను జయప్రదం చేయాలని 11 ,12 తేదీలలోమంగళగిరి సీసీఎల్ఏ ఆఫీస్ వరకు చేపట్టిన రాయబారపాదయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం టంగుటూరు సెంటర్ లో యాత్రకు స్వాగత కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వి బాలకోటయ్య మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఉంటే బ్యాంకు ద్వారా రుణాలు, పంట ఈ-క్రాప్, పంటల బీమా, నష్టపరిహారం మొదలైనటువంటి సౌకర్యాలు కౌలు రైతులు పొందవచ్చున్నారు. రైతు భరోసా కూడా వస్తుందన్నారు. ప్రకతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రభుత్వ ఆదుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే. ఆంజనేయులు, కేజీ. మస్తాన్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వి. మోజెస్, సీఐటీయూ నాయకులు టి. రాము, టి. సుబ్బారావు, ఏ. బ్రహ్మయ్య, కే. శ్రీను,. తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలాగా..

నన్నూ హత్య చేస్తే పట్టించుకుంటారా.?

- శింగరాయకొండ సిఐ తీరు పట్ల డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి అసహనం
- దాడి చేశారని చెబితే ఒంగోలు కదా.! అన్నారు
- బాలినేని ఫోన్‌తో రంగంలోకి ఒంగోలు పోలీసులు
- సజ్జలను కలిసిన డాక్టర్ బత్తుల

పోలీసులతో మాట్లాడుతున్న డాక్టర్ బత్తుల

ప్రజాశక్తి-శింగరాయకొండ

వైసిపి రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్‌రెడ్డిపై మంగళవారం రాత్రి ఒంగోలు పివిఎల్ కళ్యాణ మండపంలో దాడి జరిగింది. పాత కక్షలు నేపథ్యంతో పాటు రాజకీయాల నేపథ్యంలో దొడ్డ మహేందర్‌రెడ్డి తన అనుచరులతో కలిసి డాక్టర్ బత్తుల అశోక్ కుమార్‌రెడ్డిపై దాడి చేశారు. డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్ రెడ్డి ఒంగోలు నుంచి నేరుగా సింగరాయకొండకు వచ్చి.. సింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్‌కు ఫోన్ చేసి ఇలా తనపై దాడి జరిగిందని ఒంగోలులో జరిగిన విషయాన్ని వివరించారు. అయితే సిఐ మాత్రం ఒంగోలు తమ పరిధి కాదని వివరించడం జరిగింది. దీనిపై డాక్టర్ బత్తుల అశోక్ కుమార్‌రెడ్డి దాడి జరిగిందని చెప్తే పట్టించుకోరా..? కొండపి వైసిపి ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు చేత మీకు ఫోన్ చేపిస్తానని.. సిఐతో వివరించినట్లు తెలిసింది. అయినప్పటికీ ఒంగోలు తమ పరిధి కాదని చెప్పడం జరిగిందన్నారు. టంగుటూరులో అంగన్‌వాడీ కార్యకర్తలాగా ట్రాక్టర్ పెట్టి తనను హత్య చేస్తే అప్పుడు పట్టించుకుంటారా.? అంటూ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. సింగరాయకొండ సీఐ స్పందించకపోవడంతో మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులురెడ్డికి డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి సతీమణి ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ బత్తుల సుప్రజారెడ్డి ఫోన్ చేసి జరిగిన విషయాన్ని వివరించారు. వెంటనే ఒంగోలు డిఎస్‌పి నారాయణస్వామిరెడ్డి రంగంలోకి దిగి ఒంగోలు తాలూకా సీఐని సింగరాయకొండకు పంపించి డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డితో మాట్లాడారు. వెంటనే దాడికి పాల్పడ్డ దొడ్డ మహేందర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి బుధవారం ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకున్న అనంతరం బాలినేనితో కలిసి జరిగిన విషయాన్ని వివరించారు. తనపై దాడి రాజకీయ కోణంలో జరిగిందా.. పాత కక్షలు నేపథ్యంలో జరిగిందా.? అనే దానిపై విచారణ చేపించాలని, దీని వెనక ఎవరెవరు ఉన్నారనేది తేల్చాలని పోలీసులను కోరారు. అనంతరం తాడేపల్లిలోని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకష్ణారెడ్డి వద్దకు వెళ్లి.. డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి జరిగిన దాడి గురించి వివరించారు. అదేవిధంగా పోలీసులు వ్యవహరించిన తీరు మీద కూడా తన ముఖ్య అనుచరుల వద్దతో పాటు ముఖ్య నాయకులకు కూడా వివరించడం జరిగింది.